31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
బుధవారం 24 జూన్ 2026


## చెన్నూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 23 :** మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం లో గల లింగన్నపేట, ఏదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి, ఆల్గాం, వెంచపల్లి గ్రామాలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీల పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రతి గ్రామానికి 10 లక్షల చొప్పున నిధులను -2లో

## రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం



### రైతు విత్తన మేళాలో మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్, 23 :** రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దీనిలో భాగంగా అన్ని రకాల రైతులను ఆదుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. పెద్దపల్లిజిల్లాధర్మారం మండల కేంద్రం గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళ వారం విత్తన మేళాకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిమాట్లాడా రు.గత యాసంగి సీజన్లో పెద్ద ఎత్తునవరి, మొక్కజొన్న ధాన్యం దిగుబడి వచ్చినట్లు అధికారుల సమన్వయంతో పనిచేసిరికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు వివరిం చారు. కొను గోళ్లకు సంబంధించి నాలుగు రోజుల్లోపే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలి పారు. ధాన్యంకొనుగోలులో కేంద్ర ప్రభు త్వం సహకరించకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలు మాత్రమే రైతులు సాగు చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన వరి -2లో

ఆర్టీసీ రెవెన్యూ పెంచే విధంగా ప్రజలు సహకరించాలి

ధర్మపురి నియోజకవర్గంలో

కొత్తగా 11రూట్లలో ఆర్టీసీ సర్వీసులు

ధర్మపురి నుంచి నూతన బస్సు సర్వీసులను

ప్రారంభించిన మంత్రి అడ్లూరి

# ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి





**ధర్మపురి, జూన్ 23 (ఆంధ్రప్రభ ) :** తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ధర్మపురికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ధర్మపురి నుంచి నిర్మల్, కరీంనగర్ కు రెండు కొత్త బస్సు సర్వీసులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురి బస్టాండ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ధర్మపురి శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయానికి నిత్యం వేల మంది భక్తులు వస్తుంటారని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం నిర్మల్ నుంచి ధర్మపురి వరకు ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని మంత్రి అన్నారు. -2లో

### కోరుట్ల అభివృద్ధి..

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం






**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 23 :** కోరుట్ల అభివృద్ధి.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. కోరుట్ల మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై పట్టణంలోని పలు ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, తాగునీటి సరఫరా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, వర్షాకాల సమస్యల పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవా ల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, బోర్ల ద్వారా నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికా రులను ఆదేశించారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతి నిధులందరికీ మాట్లాడే అవకాశం కల్పించాల ని, ప్రతి కౌన్సిలర్‌కు మైక్ సౌకర్యం అం దుబాటులో ఉంచాలని -2లో

## ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

-మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

-వీర్నపల్లి కేజీబీవీలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 23 :** ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యంలో జిల్లా కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్‌లోకి వెళ్లి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు.మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తు న్నారో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పప్పులు, నూనె, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, -2లో

### సర్ సమీక్ష సమావేశానికి
## హాజరైన ఎంఐఎం నేతలు

**కరీంనగర్, జూన్ 23:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశానికి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు నాయకులు మంగళవారం హాజరయ్యారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గత ప్రజావాణి కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ తరఫున చేసిన వినతి మేరకు జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు తెలుగు భాషతోపాటు ఇంగ్లీష్ భాషలను పంపిణీ చేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని దాదాపు 390 బూతులలో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బిఎల్ఏ -2 లను నియమించినట్లు చెప్పారు ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు నాయకులు డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన అంశంలో పాల్గొంటారని ప్రజలకు విస్తృతంగా సేవలను అందిస్తారని గులాం అహ్మద్ చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజీద్ హుస్సేన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్ మోహియుద్దీన్ బాబు జాని, మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు వాజిద్ అలీ ఖాన్, అసిమ్, సురేష్, అబ్దుల్లా ఖాన్, ఖదీర్ షా ఖాన్, సామాజిక కార్యకర్త ముజీబ్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** విత్తనాలు మాత్రమే సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లా కు 25 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం జిల్లా లో 21మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. దొడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ లేదని కలెక్టర్ తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని సూచించారు. ఈసందర్భంగా ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల్లో కరెంట్ షాక్ తో మరణించిన కుటుంబాలకు నష్టపరిహారంచెక్కులను మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కోరుట్ల అభివృద్ధి..
## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** సూచించారు. ప్రజల సమస్యలను సభలో సమర్థ వంతంగా ప్రస్తావించేందుకు ఇది అవసరమని అభిప్రాయపడ్డారు. కోరుట్లలోని ప్రభుత్వ భూముల మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్న అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అలాగే పట్టణంలోని గడి బురుజు భూములను పరిరక్షించడం అత్యంత ముఖ్యమని, వాటి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తాను రాజకీయ విమర్శలు చేయడం కోసం కాకుండా ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని కొన్ని వీధుల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...** గడువు తేదీని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ తరగతులకు హాజరయ్యాలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...** ఉదయం 7గంటలకు నిర్మల్ నుంచి దస్తురాబాద్, కడెం, ఖానాపూర్ మీదుగా ధర్మపురి వస్తుందని మంత్రి వివరించారు. రోజుకు రెండు ట్రిపుల చొప్పున నిర్మల్ -- ధర్మపురి మధ్య బస్సు నడుస్తుందని మంత్రి అడ్లూరి తెలిపారు. ధర్మపురి నుంచి జగిత్యాల మీదుగా ప్రయాణం కష్టంగా ఉన్న నేపథ్యంలో రాయపట్నం, వెల్గటూర్, ధర్మారం, చొప్పదండి మీదుగా కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభించినట్లు మంత్రి వివరించారు. కొత్త సర్వీస్ ఉదయం 7గంటలకు జగిత్యాల నుంచి బయలుదేరి ధర్మపురి, రాయపట్నం, వెల్గటూర్, ధర్మారం మీదుగా కరీంనగర్ చేరకుంటుందని మంత్రి అడ్లూరి తెలిపారు. కొత్త సర్వీస్ విద్యార్థులకు, ఉద్యోగులకు ఉపయోగంగా ఉంటుందని మంత్రి తెలిపారు. అదే విధంగా కరీంనగర్ నుంచి రాత్రి 9గంటలకు ధర్మపురికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ మంత్రి పొన్న ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ చోరవతో ధర్మపురి నియోజకవర్గంలో కొత్తగా 11 రూట్లలో నూతన బస్సు సర్వీసులు నడిపించడానికి అనుమతి తీసుకున్నామని మంత్రి అడ్లూరి తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థుల సౌకర్యం కోరకు నూతన బస్సు సర్వీసులు నడిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి ఆదాయం వచ్చే విధంగా సహకరించాలని మంత్రి అడ్లూరి కోరారు. జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ ఆర్టీసీ సేవలు అందిస్తుందని అన్నారు. ధర్మపురికి వచ్చే భక్తుల కోసం నూతనంగా నడిపిస్తున్న సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని దినేష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, నాయకులు వేముల రాజుతో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, జగిత్యాల డిపో మేనేజర్ రమేష్, నిర్మల్ డిపో మేనేజర్ పండరి, ఆర్టీసీ జగిత్యాల సీఐ శ్రీనివాస్, ఎఫ్ ఎం నిర్మల్ నవీన్ పాల్గొన్నారు.

# భక్తాంజనేయ ఆలయ పున నిర్మాణం ప్రారంభం

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 23 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో శ్రీ శంకు చక్ర ఆది పెరుమాండ్ల భక్తాంజనేయ స్వామి ఆలయ పున నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఆంజనేయ ఆలయ పున నిర్మాణంతో పాటుతో పాటు శిఖర ప్రతిష్టా మహోత్సవం,గణపతి,నాగదేవత, నవ గ్రహ విగ్రహాల ప్రతిష్టామహోత్సవాన్ని యజ్ఞాచార్యులు శ్రీమాన్ వానమామలై పవన్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్నీ ఏర్పాటు చేసింది.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా పేరున్న ఆంజనేయస్వామి ఆలయ పున నిర్మాణంలో ఆలయకమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు,చుట్టు పక్కన



గ్రామాల భక్తులు,కరీంనగర్ భక్తులు భాగస్వాములై ఆలయాన్ని సుందరంగా నిర్మించారు.ప్రారంభోత్సవంలో భాగంగా ఈరోజు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాగశాల ప్రవేశం,మూలమంత్ర హోమం,స్థాపితా దేవతా హోమం,నిత్య పూర్ణాహుతి, జలాధివాసము,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం రోజున ధాన్యాధి వాసం,మంగళా శాసనం,ఫల పుష్ప శయ్యాధివాసము కార్యక్రమాలు, గురువారం రోజున ఉదయం గణపతి, నాగదేవత,నవగ్రహ విగ్రహ,యంత్ర ప్రతిష్ట,ధ్వజస్తంభ,శిఖఙ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించను న్నారు.ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి,తిరునగిరి చక్రధరస్వామి తోపాటు సహాయ అర్చకులు లక్ష్మీవర్ధన్,హర్షవర్ధన్, విష్ణువర్ధన్‌ల మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిష్టా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కేడిసిసి మాజీ చైర్మన్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు

**మొదటి పేజీ తరువాయి....** కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. లింగన్నపేట గ్రామంలో గతంలో 14 నూతన విద్యుత్ పోల్స్, 4 బోర్ వెల్స్ పనులను దాదాపు 20 లక్షల రూపాయల ఈజీఎస్, ఎస్.డి.ఎఫ్. నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. తాజాగా మరో రూ 10 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఏదుల బంధంలో 15 లక్షల రూపాయల ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో పనులు చేపట్టడం జరిగిందని, ఆల్గాం, వెంచపల్లి, జనగాం గ్రామాలలో రూ 10 లక్షల రూపాయల చొప్పున కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం అందించడం జరుగుతుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 2 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని,రూ 200 కోట్ల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ 100 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ 2.0 పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు నీటి ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రూ 46 కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వృత్తి విద్య కోర్సులు అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయడంతో పాటు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ లో నీటి వనరుల ఏర్పాటుకు రూ 40 కోట్ల రూపాయలతో ప్రత్యామ్నాయ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య రంగ బలోపేతం దిశగా కృషి చేస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, 23 మంది వైద్యులను నియమించి చెన్నూర్ లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని, మందమర్రి ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి పున: ప్రారంభానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సింగరేణి సంస్థను లాభాల బాటలోకి తీసుకువచ్చి రూ 11 వేల కోట్ల రూపాయల లాభాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఇసుక మాఫియా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, సి.సి. కెమెరాలు, వే బ్రిడ్జిల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఆల్గాం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, మూత్రశాలలు, విద్యుత్, ఇతర మరమ్మత్తు పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, జిల్లాలో మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయాలపై పోలీసు శాఖ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కోటిలింగాల పుణ్యక్షేత్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి శ్రీ కోటేశ్వరస్వామి క్షేత్రానికి వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌఖర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంవెల్గటూర్ నుండి మూడు కిలోమీటర్ల దూరం ఉండడంతో బస్సు సౌఖర్యంలేక గోదావరి, కోటేశ్వం స్వామి ఆలయానికి వెళ్లే భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ప్రతినిత్యం ఈ క్షేత్రానికి కరీంనగర్,జగిత్యాల, మంచిర్యాల తదితర జిల్లాల నుండి భక్తులు వస్తుంటారు. బస్సు సౌకర్యం లేక కేవలం స్వంత వాహనాలు ఉన్నవారు మాత్రమే వస్తున్న పరిస్థితిఉంది. సామాన్యప్రజలు బస్సుసౌకర్యం లేక గోదావరి స్నానాలకు దూర ప్రాంతాలకు వెళుతున్నారు. గతం లో జగిత్యాల డిపో కు చెందిన బస్సు నడిపేవారు, ప్రస్తుతం కొన్నేళ్లుగా రద్దు చేశారు.పవిత్ర గోదావరితీరం,అత్యంత పురాతన శైవక్షేత్రం,శాతవాహన చారిత్రక రాజదానిగా ప్రసిద్ధికెక్కిన కోటిలింగాల ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రదేశానికి కనీస బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరం. వెంటనే స్థానికప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ నిర్వాహకులు కల్పించుకొని కోటిలింగాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# కోరుట్లలో గంజాయి,మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 23 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డి.ఎస్.పి ఏ.రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ కే.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐఎం.చిరంజీవి మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో యువత కొత్త వ్యక్తుల పరిచయాలు, "ఫస్ట్ టెస్ట్"ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే ఆసక్తితో మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తి తన విచక్షణా జ్ఞానాన్ని కోల్పోవడంతో పాటు మెదడు, గుండె, కాలేయం,మూత్రపిండాలు, ఊపిరితిత్తులు,రక్తం,నాడీ వ్యవస్థ వంటి శరీరంలోని ముఖ్య అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల బానిసత్వం కారణంగా మంచి ఆరోగ్యం, దృఢమైన శరీరాన్ని కోల్పోయి జీవితంలో ఏదీ సాధించలేని స్థితికి చేరుకుంటారని హెచ్చరించారు. ఇలాంటి చెడు అలవాట్లు వ్యక్తిని ఉన్నత శిఖరాలకు చేరకుండా అడ్డుకుంటాయని ,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా,



యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెహమాన్, సాహితీ మేడం,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నట్లు ఎస్సై ఎం. చిరంజీవి తెలిపారు.

# అటవి భూములు ఆక్రమిస్తే కేసులే..!

**-వేములకుర్తి రత్నలమడుగును పరిశీలన లో**

**- జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (23) :** అడవి భూములను అనేక్రాంతం చేస్తే కేసులు తప్పవని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అదికారి రవి ప్రసాద్ అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని రత్నలమడుగును జగిత్యాల జిల్లా అటవీ శాఖ అదికారి రవి ప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ అటవి పరిసర ప్రాతలలో ఉన్న రైతులు వ్యవసాయం చేస్తు అటవి సరిహద్దులోకి రాకుదని, అటవి భూములను పరిరక్షిచటం అందరి బాధ్యత అన్నారు.అనతరం పుష్కర ఘాట్ ప్రాతంను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి రేంజర్ పద్మరావు,సెక్షన్ అటవీ అదికారి చైతన్య శ్రీ, అడవి బీట్ అధికారి గాండ్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మేళా విజయవంతం

**- రైతువేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకోండ,గోదుర్, వేములకుర్తి, ఇబ్రహింపట్నం రైతు వేదికలో మంగళవారం విత్తన మేళా నిర్వహించారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న 7 వరి వంగడాల గురించి రైతులకు వివరించి,ఆయా వంగడాల ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం మరియు సాగు విధానాలపై అవగాహన కల్పించారు. పంటలలో సమతుల్య పోషక నిర్వహణ కోసం నానో యూరియా మరియు నానో డీఏపీ వినియోగం,వాటి ప్రయోజనాలు,ఖర్చు తగ్గింపు మరియు పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి రైతులకు వివరించారు. మండలంలోని రైతులు ప్రభుత్వం సూచిస్తున్న నాణ్యమైన విత్తనాలను వినియోగించి,ఆధునిక సాంకేతికతలను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు బండి రాజేష్, పోనకంటి వెంకట్,తరి రామనుజం, బద్దం గోఫి, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, సాగర్, రావళిక, సాయికృప, విత్తన డీలర్లు, విత్తన కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు మంత్రి అడ్లూరి పరామర్శ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జూన్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగాం మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మంగళవారం తిరుపతి వద్దకు వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య విషయం గురించిఅడిగితెలుసు కున్నారు.ఇటీవల అదే గ్రామానికి చెందిన కిట్టు అనేయువకుడు అనారోగ్యంతో మృతిచేందగా అతనికుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

**- విద్యాభివృద్ధికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా,అమ్మక పేట గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర విద్యా సామగ్రిని మొత్తం 50 విద్యార్థులకు ప్రెండ్ చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో అందచేశారు.ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తు ,2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అనేక సేవకార్యక్రమాలు చేపడుతున్నట్టు ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్, గంగారెడ్డి, అశోక్ రాంప్రసాద్,సన్నీ,గాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెవాలి

**- పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం**

**- ఇబ్రహింపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (23) :** విధ్యర్డులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తెవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025-26 పదవ తరగతి పూర్తి చేసి మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ విధ్యర్డులను,చదువు చెప్పిన ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రతి ఒక్కరు గోల్ పెట్టు కోని చదివి ఉన్నత చదువులు చదివిన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి,అశోక్,వనిత, రాజేంద్రప్రసాద్, సుమతి, ఉదయశ్రీ ,స్వామి ,భూలక్ష్మి విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు సర్కారు భరోసా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** జన్మనిచ్చిన తల్లి దండ్రులు వృద్దాప్యంలో నిరాధరణకు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల భద్రత చట్టం-2026 తెచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వయోధికుల వేధింపుల నివారణకు అవగాహన పక్షో త్సవాల సందర్భంగా టాస్క ముద్రించిన అవగాహన పిలుపు పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని వృద్ధుల భద్రతకు,సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరపున తన వినతి మేరకు,మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కుమార్ చొరవతో వృద్ధాశ్రమము నిర్మాణం పూర్తయ్యిందని త్వరలో అందుబాటులోకి వస్తుందని, అల్పాహారం,వైద్య సేవలు, వినోద కార్యక్రమాల కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయించామన్నారు. పిల్లల నిరాధరణకు గురవుతున్న సీనియర్ సిటిజెన్స్ సమస్యల పరిష్కారం, సంక్షేమము కోసం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,వారి సంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,పి. హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి. యాకూబ్ తదితరుల సేవలను అభినందించారు. సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు కు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ సేవలకు అసోసియేషన్ భవన్ నిర్మాణంకు ప్రభుత్వ స్థలం,నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్‌పల్లి ఆర్డీవో జీ.నర్సింహారావులు వృద్ధులు కేసులు పరిష్కారంలో తమ అసోసియేషన్ సహకారంతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ,వొద్దినేని పురుషోత్తం రావు,బాలయ్య,సంయుక్త కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్,ఎం.డి. ఇక్బల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపూరి అధ్యక్షులు కండ్ గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, సారంగపూర్ అధ్యక్షులు కే.గంగ రెడ్డి, గొల్ల పల్లి అధ్యక్షులు వీరా రెడ్డి, రాయికల్ అధ్యక్షులు వేణు గోపాల్ రావు మహిళా కార్యదర్శులు బొబ్బాటి కరుణ, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**చురకలు ప్రతినిధి,వెల్గటూర్, జూన్ 23 :** మండలంలోని ప్రజల కోసమైనా, పార్టీ నాయకుల కోసమైనా ఎప్పుడు ముందుంటారు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పార్టీ లో ఒక నాయకుడికి గాని కార్యకర్తకు గాని ఆపద వస్తే ఏ విధంగా స్పందిస్తారో అనే విషయం ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావు పేట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొప్పుల ప్రసాద్ గత వారం రోజుల క్రితం కరీంనగర్‌లో తన పనులు ముగించుకొని ఇంటికి తిరుగు



ప్రయాణంలో ధర్మారం మండలంలోని కటికెనపల్లి వద్ద ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ఈదురు గాలులు సంభవించి ఒక్కసారిగా ఒక సన్నని వైర్ తన గొంతుకు తట్టుకొని సుమారు చాలా వరకు కట్ అయ్యి ముప్పై వరకు గొంతుకు కుట్లు పడ్డాయి దీంతో కరీంనగర్‌లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు విషయం తెలుసుకుని ప్రసాద్‌ను పరామర్శించారు. ప్రమాద ఘటన పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొప్పుల ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచెందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు యాగండ్ల మల్లేష్,మాజీ మండల అధ్యక్షుడు మూగల సత్యం,కొప్పుల సురేష్, మాల్యాల అంజి,తదితరులు పాల్గొన్నారు.

## బట్టపెల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన



**చురకలు ప్రతినిధి, సారంగాపూర్, జూన్ 23 :** సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ సలీమ్ పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, పని పరిస్థితులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలోనే కూలీలతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు మంత్రి అడ్లూరి పరామర్శ



**చురకలు ప్రతినిధి,వెల్గటూర్, జూన్ 23 :** వెల్గటూర్ మండలం పాశిగాం మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మంగళవారం తిరుపతి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయం గురించిఅడిగితెలుసు కున్నారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన కంటెమ్ తిరుపతి(కిట్టు )అనేయువకుడు అనారోగ్యంతో మృతిచేందగా అతనికుటుంబాన్ని పరామర్శిం చి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు టి,శైలెందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్,సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు కుస లక్ష్మణ్,స్థంభంపల్లి, వెంకటాపూర్,కోటిలింగాల సర్పంచ్ లు భూపెల్లి రాజయ్య, బిళ్ళకూరి తిరుపతి, పర్శ కోటయ్య,సందీప్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, గుమ్ముల అజయ్ మాజీ సర్పంచ్ అల్లం బచ్చయ్య, బరుపటి జనార్ధన్ గొప్పతి నరేష్,పాకాల నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఊరికి సబ్ స్టేషన్ వద్దు

**-63 జాతీయ రహదారిపై గ్రామస్తుల నిరసన**

**చురకలు ప్రతినిధి,ధర్మపురి,జూన్ 23 :** ధర్మపురి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ని 89 సర్వే నెంబర్ భూమి లో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారులు స్థల పరిశీలన చేస్తున్న సందర్భంలో విషయం తెలుసుకున్న బూరుగుపల్లి గ్రామ ప్రజలు మంగళవారం సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్న స్థలంలో అనంతరం 63 నెంబర్ జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. సబ్ స్టేషన్ ఏర్పాటుతో గ్రామంలో ఇతర అవసరాలకు భూమి ఉండదని భూమి లేకపోవడంత వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఇబ్బంది అవుతుందని అదేవిధంగా గ్రామంలో ఇప్పటికి ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయ నిర్మాణానికి



స్థలం లేదని ఆ స్థలంలో ఐకెపి కొనుగోలు కేంద్రంతో పాటు క్రీడా ప్రాంగణం అంగన్వాడి సెంటర్ ను నిర్మించుకుంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి 89 ఏమో సర్వే నెంబర్ ప్రభుత్వ అనుమతులు రాగా మంగళవారం అధికారులు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. నిర్మాణానికి గ్రామపంచాయతీ నుండి ఎటువంటి తీర్మానం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ సంఘనబట్ల దినేష్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు మరో సారి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు. సుమారు గంటకు పైగా జాతీయ రహదారిపై సర్పంచ్ గుర్రపు రేఖ తో పాటు మహిళలు తదితరులుప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రోడ్డు కు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ధర్మపురి తహశీల్దార్ ,ఎరుకొండ శ్రీనివాస్, ధర్మపురి ఎస్ఐ జి మహేష్ లు గ్రామస్థులకు నచ్చచెప్పిన ఆందోళనలు విరమించలేదు కలెక్టర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రావాలని బిష్మించుకొని కూర్చున్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**చురకలు ప్రతినిధి,కొడిమ్యాల, జూన్ 23 :** కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గౌతం కృష్ణ, హర్షిత్ లకు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ శనివారం బహుమతులను ప్రధానం చేసినట్లు కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో చెస్, బ్యాడ్మింటన్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. కాగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద స్టేడియంలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన



బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొడిమ్యాల మండల స్థాయిలో చెస్ విభాగంలో గౌతమ్ కృష్ణ, బ్యాడ్మింటన్ విభాగంలో కట్టెకోల హర్షిత్ లు విజయం సాధించగా అడిషనల్ కలెక్టర్ వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డివైఎస్ ఓ డాక్టర్ కోరుకంటి రవికుమార్ ,జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వాణి- శ్రీనివాస్ తదితరులు గౌతమ్ కృష్ణ , హర్షిత్ లను అభినందించినట్లు కోచ్ ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. కొడిమ్యాల మండలానికి చెందిన విద్యార్థులు గౌతం కృష్ణ, హర్షిత్ లు బహుమతులు అందుకోవడం పట్ల మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని స్వరూప, ఎస్సై ఎస్. సందీప్ ,హెచ్ ఎం ఆచి విజయేంద్ర ,ఉపాధ్యాయ బృందం తదితరులు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# బాసర అమ్మ వారి ఆలయంలో భారీ చోరీ

**-ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్ 23 :** ఈరోజు ఉదయం బాసర మహంకాళి ఆలయంలో జరిగిన చోరీ ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఈరోజు ఉదయం బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం పైఅంతస్తులోని మహంకాళి ఆలయంలో అమ్మవారి వెండి కిరీటం,హుండీని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మహంకాళి ఆలయ గేటు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.నగదు కాజేసి.. అనంతరం హుండీ వ్యాసగుడి దగ్గర పడేసి పరారయ్యారు.అర్చకులు మంగళవారం తెల్లవారుజామున పూజ కోసం వెళ్లి చూడగా చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంగా ఘటన జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ. జానకి షర్మిల పరిశీలించి,చోరీ జరిగిన పరిస్థితులు,సేకరించిన ప్రాథమిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఘటనకు సంబంధించిన ప్రతి కోణంలో దర్యాప్తు చేపట్టి,నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచాలని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని,త్వరలోనే నిందితులను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్,సమ్మయ్య,ఎస్ఐ లు ఇతర పోలీసు సిబ్బంది,దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

# వితంతువుల పట్ల వివక్ష తగదు : సర్పంచ్ అందే శ్రీమతి




**చురకలు విలేఖరి వీణవంక జూన్ 23 :** వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో ప్రపంచ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బాలవికాస ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,భర్తలను కోల్పోయిన మహిళల పట్ల ఇంటా,బయటా వివక్ష కొనసాగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల్లో విద్య, చైతన్యం పెంపొందితేనే ఇటువంటి దురాచారాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.సమాజంలో మార్పు తీసుకు రావడానికి ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ, అనారోగ్యం లేదా రోడ్డు ప్రమాదాల కారణంగా భర్తలను కోల్పోయిన మహిళలు ఎందుకు సామాజిక శిక్షలు అనుభవించాలని ప్రశ్నించారు. పుట్టుకతో వచ్చిన హక్కులను, సంప్రదాయాల పేరుతో మహిళల నుంచి దూరం చేయడం తగదని అన్నారు.వితంతువుల పట్ల వివక్ష చూపడం నేరమని,పుట్టింటి వారైనా, అత్తింటి వారైనా తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు.అలాగే, భార్యను కోల్పోయిన పురుషులు పునర్వివాహాలు చేసుకున్నట్లే, భర్తను కోల్పోయిన మహిళలకు కూడా పునర్వివాహాలకు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు.బాలవికాస సభ్యురాలు హైమావతి మాట్లాడుతూ,వితంతువుల పట్ల కొనసాగుతున్న వివక్ష, దురాచారాలను ఇకపై సహించబోమని స్పష్టం చేశారు.బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత,ఎ.స్వాతి,ఆసియా, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ బందోబస్తు మధ్య చిరు వ్యాపారస్తుల షెడ్ల తొలగింపు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 23 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏ 1 హోటల్ పక్కనుండి మార్కెట్ రోడ్డు వరకు స్థలంలో గల చిరు వ్యాపారస్తుల షెడ్లను (ఆక్రమణలను)మంగళవారం మున్సిపల్ అధికారులు జెసిబి లతో ఒక్కసారిగా తొలగించారు.అధికారులు హఠాత్తుగా వచ్చి తాము వ్యాపారాలు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్లను తొలగించడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.గత 30ఏళ్లకు పైగా ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల స్థలంలో తాము వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని, ఎలాంటి సమాచారం లేకుండా అధికారులు వ్యాపార షెడ్లను తొలగించి తమ ఉపాధిని నిర్వీర్యం చేశారని బాధిత వ్యాపారస్తులు వాపోయారు. ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు మున్సిపల్ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతల కార్యక్రమాన్ని కొనసాగించారు. కూల్చివేతల పనులు జరుగుతుండడంతో మార్కెట్ రోడ్ లో రెండు వైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలు నియంత్రించారు. ఏదేమైనా ఒక్కసారిగా చిరు వ్యాపారస్తుల దుకాణాలను అధికారులు తొలగించడంతో మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ రోడ్ ప్రాంతం వ్యాపారాలు సాగక చిన్నబోయినట్లు కనిపించింది.

# దళిత రత్న అవార్డుకు భక్తుల రాజలింగం,కారంగుల మల్లేష్ ఎంపిక



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మక దళిత రత్న అవార్డులకు బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు బత్తుల రాజలింగం , కారంగుల మల్లేష్ ఎంపికయ్యారు.దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాసేవా రంగాల్లో వారు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కార్యాలయంలో అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. వారి సేవలు బెల్లంపల్లి ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు.అవార్డు గ్రహీతలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజ సేవ పట్ల వారి అంకితభావం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించిన నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 23 :** భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత ఐక్యత, సమగ్రత కోసం జీవితాంతం పోరాడిన మహానేత. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రధానమంత్రి ఉండటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. “ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేంగే” అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించారు.1953లో పర్మిట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అనుమతి లేకుండా జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సందర్భంగా ఆయనను అరెస్టు చేసి నిర్బంధించారు.అనంతరం 1953 జూన్ 23న నిర్బంధంలోనే ఆయన మరణించారు. ఆయన త్యాగం దేశ సమగ్రతకు అంకితమైన గొప్ప బలిదానంగా నిలిచిందని బత్తిని నరేష్ గౌడ్ పేర్కొన్నారు.ఐటీ సెల్ కన్వీనర్ గొడుగు వినోద్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోలుగురి రమేష్, దామోదర్ బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, కూచినపల్లి రాకేష్, పోతుల విజయ్, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసపల్లిలో వితంతువుల దినోత్సవం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 23 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లి లో బాలవికాస ఆధ్వర్యంలో వితంతువుల దినోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ వితంతువులను చిన్న చూపు చూడొద్దని అన్నారు. సామాజిక మూఢచారాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. వివిధ సందర్భాలలో సాంప్రదాయాలలో ఉత్సవాలలో వితంతువులను దూరం పెట్టడం తగదని అన్నారు.వితంతువులకు సహకారం అందించాలని,వివిధ రంగాలలో అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వరరావు, కార్యదర్శి సంపత్,వార్డ్ సభ్యులు బిక్షపతి,తునికి లక్ష్మి,వెంకట్రావు,విజయ్, నజీమా, బాలవికాస సమన్వయకర్తలు ఎండి ఖాజాబీ, రజిత,కళ్యాణి కళ్యాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట గ్రామ వాసికి దుబాయ్‌లో అరుదైన అవకాశం

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 23 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మేగీ కృష్ణ హరి గత 15 సంవత్సరాలుగా దుబాయిలో ఉంటున్నాడు. కృష్ణ హరి తండ్రి మేగీ నరసయ్య ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో పనిచేసి ఇటీవల కాలంలో పదవి విరమణ చేశారు. ఈ క్రమంలో ఇండియన్ పీపుల్స్ ఫోరం ఫర్ దుబాయ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఎల్లారెడ్డిపేట గ్రామ వాసి కి అరుదైన అవకాశం రావడంతో ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత బాలరాజు యాదవ్ తో పాటు కృష్ణహరి తో విద్యాభ్యాసం చేసిన మిత్రులు చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి,దూస శ్రీనివాస్, మాదాసు నాగరాజ్, కదిరి రవి గౌడ్, ముత్యాల సురేష్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

## -కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూన్ 23 :** సీజనల్ వ్యాధుల నివారణకు సమన్వయంతో పనిచేయాలని కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వ హించి దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డయేరియా నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలను ప్రజలకు అందుబాటులో ఉంచడం, సురక్షిత తాగునీటి వినియోగం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామస్థులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశం లో మండల వైద్యాధికారి డాక్టర్ సమీనా తబస్సుమ్, మండల విద్యాధికారి నరేషం, భూషణ్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన సీడీపీఓ



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూన్ 23 :** మెట్‌పల్లి సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) ప్రాజెక్టు అధికారి డి.పద్మ మంగళవారం కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంతను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల బోథ్ నుంచి బదిలీపై మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా బాధ్యతలు స్వీకరించిన డి. పద్మ, చైర్‌పర్సన్‌ను కలిసి శాఖ కార్యకలాపాలపై చర్చించారు.ఈ సందర్భంగా తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించి,గర్భిణులు,బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఏబీవీపీ బంద్ విజయవంతం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 23 :** ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టాను రాజ్యాంగ వసూలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతమైంది.ఈ సందర్భం గా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాపాక నిఖిల్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం ప్రహరీ గోడలు భద్రత లాంటి లోపించి అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులను పెంచుతూ వసూలు చేస్తూ పాఠశాల కేంద్రంగా పుస్తకాలను యూనిఫాములను అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న పట్టించుకోవడానికి మండల విద్యాధికారులు జిల్లా విద్యాధికారులు లేకపోవడం చాలా బాధాకరం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల పాఠశాలలు ఉంటే దాదాపు 23 వేల పాఠశాలలను మూసివేసే నీచమైన కుట్రకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ము కాయడం కోసం ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయాలనే చూస్తుంది ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేసి నూతన విద్యా విధానం 2020 నీ తక్షణమే అమలు చేసి నాణ్యమైన విద్యా బోధనకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం పెట్టిస్తానని మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప ఇప్పటివరకు ,ఏ పాఠశాలలో ప్రారంభం చేశారు తెలుపాలన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ముద్దు నిద్ర వేడి ప్రభుత్వ పాఠశాలలపై చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుందారపు రాజు ,మనోజ్ ,రాహుల్ రాజు, పునీత్ ,చందు, తిరుపతి, మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా దూమల రాజ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 23 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా దూమల రాజ్ కుమార్ ను నియమిస్తూ శుక్రవారం గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య వారికి నియామక పత్రం అందచేశారు.అనంతరం దూమల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్యలకు,తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజా పాలనా ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 23 :** కమాన్‌పూర్ మండలం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రోత్సహించే బాధ్యత మనందరిపై ఉందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,ఎస్సై కొట్టే ప్రసాద్, సర్పంచులు జంగిలి పోచాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగు సత్యనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండలం లోని గుండారంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల వివరాలపై సీనియర్ జర్నలిస్టు రూపొందించిన సిడిని మంగళవారం కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సిడిని ప్రముఖ మెజీషియన్ యాంకర్ మేజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించగా చంద్రపాల్ ఎడిటింగ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండారం కళాశాలలో విద్యార్థుల సంఖ్య దినదినం పెరిగిపోతుందని దీనికిగాను ఉపాధ్యాయుల విద్యాబోధన మరియు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ ప్రోత్సాహమే అని అన్నారు.ఈ కళాశాల లో ఇప్పటికే 160 మంది నూతన విద్యార్థులు చేరినట్లు ప్రిన్సిపాల్ కాశీమల సుధాకర్ తెలిపారు. అలాగే తమ తమ గ్రామాల్లోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను గుండారం కళాశాలలో చేరేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతిప్రజానిధి పై నాయకులపై ఉందని పేర్కొన్నారు.ఈ సిడిని తాను సొంతంగా తీసి కళాశాల యొక్క విశిష్టతను ప్రజలకు వివరించేలా తీసిన జబ్బార్ ఖాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ సర్పంచ్ సోహెల్,గుండారం హెచ్ఎం రమణారెడ్డి,వార్డు సభ్యులు దామెర దేవయ్య, మెరుగు కుమార్, పచ్చునూరి రాజ్ కుమార్,లెక్చరర్లు జాలిగాం రమేష్,సంజీవ్,హేమచందర్, వంశీ,రూప,వసీం,వినోద,మధుసూదన్ ,చిరంజీవి, సంజీవ్,లైబ్రరీ రియల్ నగేష్, తోపాటు మల్యాల మహేష్, కమ్మ గోని అనిల్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిడి రూపకర్త జబ్బార్ ఖాన్ ను ఘనంగా సన్మానించారు.



# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 23 :** హుజురాబాద్ మండలంలో మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత మెరుగుపరచేందుకు ప్రధానోపాధ్యాయులు,ఎండీఎం నిర్వాహకులు,వంట సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన,రుచికరమైన, పోషకా హారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.కూరగాయలను శుభ్రంగా కడగడం,సరైన విధంగా కోయడం,ఆహార పదార్థాలను పరిశు భ్రంగా నిల్వ చేయడం, వంట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్‌పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ సహాయంతో శుచి, శుభ్రతతో కూడిన పోషకాహార భోజనం తయారీ విధానాన్ని ప్రయోగాత్మక ఉదాహరణల తో వివరించారు.ప్రతి మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ,వంట ప్రక్రియలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ దేవారం మేరీ శోభారాణి,కొంపెల్లి సంజీవ్,చల్లూర్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎనగంటి అనురాధ, తిరుపతి,బాలుర పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం శ్రీభవాని,తిరుపతమ్మ నిర్వహించారు.మండలంలోని మూడు కాంప్లెక్స్‌ల పరిధిలోని మొత్తం 48 పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు,మధ్యాహ్న భోజన నిర్వాహకులు,సహాయకులు సిఆర్పిలు తదితరులు కలిపి సుమారు 100 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హత్య కేసును ఛేదించిన మెట్‌పల్లి పోలీసులు

### -వివరాలు వెల్లడించిన డిఎస్పి ఎ.రాములు

**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జూన్ 23 :** మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన దాసరి రాజేంద్రప్రసాద్ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసు,లోతైన దర్యాప్తులో హత్యగా తేలడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన గొడ్డలి, బంగారు చైన్ సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్‌పల్లి డీఎస్పీ ఏ.రాములు పర్యవేక్షణలో,సీఐ బి.సురేష్ బాబు నేతృత్వంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది.ఎస్ఐలు పి.కిరణ్ కుమార్, జి.నవీన్ కుమార్,ఏ.అనిల్‌కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ కేసును ఛేదించారు.ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మెట్‌పల్లి పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ (55) బిల్డర్‌గా పనిచేస్తూ



హనుమాన్ నగర్‌లో ఓ ఇంటి నిర్మాణం చేపట్టారు.టైల్స్, పెయింటింగ్ పనుల కోసం ఉత్తరప్రదేశ్‌కు చెందిన గౌతమ్ కుమార్ అనే కార్మికుడిని పనిలో పెట్టుకున్నారు. ఈ నెల 20వ తేదీ రాత్రి నిర్మాణ స్థలంలో రాజేంద్రప్రసాద్ తలకు తీవ్రగాయాలతో రక్తపు మడుగులో మృతదేహంగా కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు పోలీసులు మొదట అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థల పరిశీలన, మృతుడి గాయాలు, మెడలో ఉన్న బంగారు చైన్ కనిపించకపోవడం, సాంకేతిక ఆధారాలు,సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు కేసును హత్యగా నిర్ధారించారు. మృతుడి వద్ద పని చేస్తున్న గౌతమ్ కుమార్‌పై అనుమానం పెరగడంతో అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో గౌతమ్‌కుమార్ నేరాన్ని అంగీకరించాడు .కూలీ డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాజేంద్రప్రసాద్ మెడలో ఉన్న బంగారు చైన్,ఉంగరం దోచుకోవాలని ముందే ప్లాన్ చేసినట్లు తెలిపాడు.పని విషయంలో పలుమార్లు మందలించడంతో అతనిపై కోపం పెంచుకున్నానని వెల్లడించాడు. ముందస్తుగా గొడ్డలి కొనుగోలు చేసి, 20వ తేదీన నిర్మాణ స్థలంలో జరిగిన వాగ్వాదం అనంతరం రాజేంద్రప్రసాద్ తలపై గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.అనంతరం బంగారు చైన్ తీసుకుని,ఎవరికి అనుమానం రాకుండా మృతుడి ఇంటికి వెళ్లి రాజేంద్రప్రసాద్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు అంటూ కుటుంబ సభ్యులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి పోలీసులు 7.25 గ్రాముల బంగారు చైన్ (గణపతి లాకెట్‌తో సహా) రక్తపు మరకలతో ఉన్న దుస్తులు,మొబైల్ ఫోన్,హీరో హోండా స్ప్లెండర్ బైక్,హత్యకు ఉపయోగించిన ఇనుప గొడ్డలి,పెయింట్ బకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును వేగంగా ఛేదించిన మెట్ పల్లి పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# మాట నిలబెట్టుకున్న వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్

**చురకలు విలేఖరి,కరీంనగర్, జూన్, 23 :** సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నుండి రెండు రాష్ట్రాలుగా విడిపోయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అప్పటినుండి ఇప్పటివరకు ఎవరు చేయనటువంటి పనులు చేస్తూ ఉద్యోగ సంఘాలు వెళ్లి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు కలిసి మన వాణిజ్య పన్నుల శాఖలో చాలా సంవత్సరాలుగా కొత్త డివిజన్లో కొత్త సర్కిల్ మరియు అధికారుల ఉద్యోగుల ప్రమోషన్ల గురించి ఎవరు కూడా పట్టించుకోలేదని కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే ఎంతో చొరవ తీసుకొని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 19 వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ కార్యాలయాలను గతంలో 15 డివిజన్లు ఉంటే ఇప్పుడు కొత్తగా నాలుగు డివిజన్లో మంజూరు చేయించడం వలన ఇప్పుడు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 19 డివిజన్లో ఏర్పడినాయి అలాగే ఎన్నో కొత్త సీటీఓ కార్యాలయాలు మంజూరు చేయించిన ఘనత తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఇన్చార్జ్ తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు కే పేరు దక్కిందని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు.గతంలో ఇలాంటి కమిషనర్ లేక ఎన్నో సమస్యలు ప్రక్కన పెట్టినారు ప్రతిసారి వెళ్లి అప్పటి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ నీతు కుమార్ ప్రసాద్ ఐఏఎస్ డాక్టర్ టిడి కె



శ్రీదేవి ఐఏఎస్ ఇలాంటి ఇంకో కొంతమంది అధికారులు ఉద్యోగుల సమస్యల గురించి కానీ అధికారుల ఉద్యోగుల ప్రమోషన్ల గురించి గానీ పట్టించుకోకపోవడంతో వాణిజ్య పన్నుల అధికారులు మరియు ఉద్యోగులు మానసికంగా కుమిలి పోయినారు. అనుకోకుండా దేవుడు వరమిచ్చినట్టే మా వాణిజ్య పన్నుల శాఖకు పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ఇప్పటివరకు ఎం రఘునందన్ రావు రాత్రి పగలు వాణిజ్య పన్నుల శాఖలు ఉన్న సమస్యల మీద అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క విషయం తెలుసుకొని దాన్ని తర్వాత ఒక సమస్య పరిష్కరించుకుంటూ వచ్చి ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత ఎం రఘునందన్ రావు కె పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఏ సమస్య అయినా దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే ఆ సమస్య పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల వద్దకు వెళ్లడానికి కావలసిన డబ్బులను గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ద్వారా ఎన్నో పెద్ద ఇండస్ట్రీస్ వివిధ రకాల కంపెనీలకు సంబంధించిన అన్ని రకాల బకాయిలను వసూలు చేయిస్తూ ప్రభుత్వ ఖజానాకు 30 తారీఖు లోపు జమ అయినట్లు తమ వంతు ఎంతో కృషి చేస్తున్న కమిషనర్ ఎం రఘునందన్‌రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ప్రతిసారి వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో సమావేశాలు జరిపిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 19 డివిజన్లకు సంబంధించిన జాయింట్ కమిషనర్లతో సమావేశాలు ఏర్పాటుచేస్తూ మన డిపార్ట్మెంట్‌కు మంచి పేరు రావాలంటే మనము కూడా ఎంత కష్టపడితే అంత మంచిదని అధికారులకు చెప్పుతూ వివిధ రకాల సలహాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రం అంతట నుండి తెలంగాణ రాష్ట్రం ఖజానాలో బడ్జెట్ జమ అయినట్లు చర్యలు చేపడుతున్న కమిషనర్ ఎంరఘునందన్‌రావు ఇలాంటి అధికారి మా యొక్క వాణిజ్య పన్నుల శాఖకు రావటం మా వాణిజ్య పన్నుల అధికారుల మరియు ఉద్యోగుల అదృష్టమని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు ఎన్నో సంవత్సరాల నుండి వాణిజ్య పన్నుల శాఖలో అధికారులకు మరియు ఉద్యోగులకు ప్రమోషన్లు రాక ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అలాంటి వారందరికీ ప్రమోషన్లు ఇచ్చిన ఘనత ఎం రఘునందన్ రావుకి పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ అన్నారు .రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ రావటములో మొట్టమొదటి డిపార్ట్మెంట్ జీఎస్టీ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ మరియు ఎక్సైజ్ శాఖ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రభుత్వ ఖజానాలో ముఖ్యమైన శాఖలు ప్రభుత్వ ఖజానాల్లో డబ్బులు జమ చేయించడం లో ఈ యొక్క నాలుగు డిపార్ట్మెంట్లు దీనిలో వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఎక్కువ రెవిన్యూ ప్రభుత్వ ఖజానాలో జమ చేయించడంలో ఎంతో చొరవ తీసుకుంటూ ఎప్పుడు కూడా చాలా బిజీ ఉంటూ ఎటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో మరియు ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశాలు జరుపుతూ ప్రభుత్వ ఖజానాలో ఎక్కువ రూపంలో డబ్బులు ఖజానాల్లో చేయించడంలో ఎం రఘునందన్ రావు ఎంతో శ్రద్ధ వహిస్తారు.వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ నుండి ఏ సి టి ఓ నుండి డి సి టి ఓ మరియు సి టి ఓ ప్రమోషన్లు ఇచ్చుకుంటూ సీటీఓ నుండి డిప్యూటీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ నుండి జాయింట్ కమిషనర్ మరియు అడిషనల్ కమిషనర్ ప్రమోషన్లు ఇచ్చిన ఘనత రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావుకు పేరు దక్కిందని ముజాహిద్ హుస్సేన్ అన్నారు.వాణిజ్య పన్నులశాఖ అధికారులు ఉద్యోగుల సమస్యలను తనసమస్యగా అనుకుంటూ ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి ఎం రఘునందన్ రావు ఐఏఎస్ అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# సన్న రకాలు సాగు చేయండి



### -రైతులు సంక్షేమం సర్కార్ ధ్యేయం

### -విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేకరి, గొల్లపల్లి,జూన్ 23 :** రైతుల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ రైతు వేదికలో విత్తనమేళా కార్యక్రమాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత యాసంగి సీజన్‌లో పెద్ద ఎత్తున వారి ధాన్యం,మొక్కజొన్న దిగుబడి వచ్చిందని అన్నారు.అధికారుల సమన్వయంతో పనిచేసి రికార్డు స్థాయిలో ధాన్యం,మక్కలు కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. కొనుగోలు చేసిన నాలుగు ఐదు రోజుల లోపు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. వానాకాలం సీజన్ లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల విత్తనాలు మాత్రమే రైతులు సాగు చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. గొల్లపల్లి మండలం శ్రీరాములు పల్లి గ్రామంలో రూ. 70 లక్షలతో ప్రమాదకరం గా ఉన్న కరెంట్ వైర్లు తొలగించినట్లు మంత్రి వివరించారు. గ్రామంలో ఐకేపీ సెంటర్ తో పాటు గ్రౌండ్ ప్రతిపాదనలు వచ్చాయని గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లు సంఘ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ గతంలో పెద్ద ఎత్తున రైతులు యూరియా స్టాక్ చేసే వారిని కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని అన్నారు. రోడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ లేదని కలెక్టర్ తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేది నుంచి 31వ తేది వరకు రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహి స్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఏడు రకాల విత్తనాలు మాత్రమే సాగు చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను పరిశీలించిన ఏవో

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూన్ 23 :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అయా గ్రామలలో ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఎరువుల నిల్వలు, అమ్మకాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్, రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, ఎలాంటి అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు అమ్మకాలు చేయరాదని డీలర్లకు సూచించారు. రైతులకు అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు అందించాలని, ప్రతి అమ్మకాన్ని తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.



ఎరువుల దుకాణాల్లో సరైన బోర్డులు ప్రదర్శించడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.